

రాయితీతో మామిడి ఫ్రూట్ కవర్ల సరఫరా

ప్రజాశక్తి-మదనపల్లి

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రాయితీపై మామిడి ఫ్రూట్ కవర్ల సరఫరా చేస్తున్నట్లు హార్టికల్చర్ అధికారి ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో ఫ్రూట్ కవర్స్ వాడటం వలన నాణ్యమైన దిగుబడులు రావడంతో పాటు తామర పురుగు, తేనె మంచు పురుగు, పండు ఈగ నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. అధిక ఎండ, వడగండ్ల వాన నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. మామిడి తోటలో కాయలు నిమ్మకాయ లేదా కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడు గాలి చొరబడకుండా తొడిమ వరకు కట్టుకోవాలని సూచించారు. ఫ్రూట్ కవర్స్ వాడటం వలన కాయలు మంచి సైజు రావడంతో పాటుగా ఎక్స్‌పోర్ట్ క్వాలిటీకి కావలసిన నాణ్యతను కలిగి ఉంటాయన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఒక రైతుకు గరిష్టంగా పదివేల కవర్లను 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. కావలసిన రైతులు ఒక కవర్‌కి ఒక రూపాయి 20 పైసలు నాన్ సబ్సిడీని రైతు వాటాగా చెల్లించి ఉద్యాన శాఖ కార్యాలయంలో కవర్లను పొందవచ్చని తెలిపారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులు రూ.21 లక్షలతో కొనుగోలు చేసిన ఆరు చెత్త సేకరణ ఆటోలను కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సమక్షంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. చెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజులలో మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

సమస్యల రహిత సమాజం కోసం నిరంతర కృషి

చిన్నమండెం : అన్నమయ్య జిల్లాను సమస్యల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమాలు, భూ దోపిడీలతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే ప్రజల సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చాలావరకు సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఏ ఒక్కరు భూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందరరేగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు సంత ృప్తి వ్యక్తం చేశారు.



చెత్త సేకరణ ఆటోల తాళాలను అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీకోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 11వ తేదీన జరుగనున్న శ్రీసీతారాముల కల్యాణం ఏర్పాట్లను టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మంతో కలసి టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి బుధ వారం పరిశీలించారు. శుక్రవారం శ్రీకోదండరామ స్వామి కల్యాణానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న సందర్భంగా ఒంటిమిట్టలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా ఒంటి మిట్టలోని టిటిడి అతిథి గృహం వద్ద ముఖ్యమంత్రి బస చేసే గదులలో ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కోతలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాలలో పచ్చదనం, పుష్పాలంకరణలు తాజా పుష్పాలతో ఏర్పాటు చేయాలన్నారు. టిటిడి అతిథి గృహం నుండి ఆలయం వరకు పరిసర ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయంలోపుల ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో నిల్వ వున్న సామగ్రి, వస్తువులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆలయం అంతా కలియ తిరిగారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు విద్యుత్ కాంతులు, పుష్పలంకరణలలో రాజీ లేకుండా నాణ్యంగా పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. భక్తులు అందరికి అన్నప్రసాదాలు, స్వామివారి కల్యాణ తలంబ్రాలు, శ్రీవారి లడ్డు ప్రసాదం, తాగునీరు, మజ్జిక పంపిణీ చేస్తామని చెప్పారు. భక్తుల రద్దీకి తగ్గట్లు జిల్లా రెవిన్యూ, పోలీసు, స్థానిక పంచాయతీ, టిటిడి అధికారులు సమిష్టిగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ ప్రాంతాలలో మరింత అప్రమత్తంగా అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి : కలెక్టర్


కడప: ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభ భవన్‌లో జెసి అదితిసింగ్ సింగ్‌తో కలిసి శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబందిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందరక్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. కల్యాణోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టిటిడి అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు ఆర్‌డిఒలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.

2 వేల మందితో పటిష్ట భద్రత : ఎస్‌పి

కడప అర్బన్: ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11న శుక్రవారం నిర్వహించనున్న సీతారాముల కల్యాణం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి ఇ.జి.అశోక్ కుమార్ పేర్కొన్నారు. రెండు వేలకు మందిపైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బందో బస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్‌పిలు, 25 మంది డిఎస్‌పిలు, 73 మంది సిఐలు, 177 మంది ఎస్‌ఐలు, 1700 మంది పోలీసు సిబ్బంది ఉన్నా రని పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఎస్‌పి బందో బస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీస్ అధికా రులకు, సిబ్బందికి, ఎఆర్ సిబ్బందికి బందోబస్తు ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్త కుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. శ్రీ కోదండ రామాలయం, కల్యాణ వేదిక, పార్కింగ్, టిటిడి గెస్ట్ హౌస్ ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. గ్యాలరీ, వివిఐపి ప్రవేశ మార్గం, విఐపి ప్రవేశ మార్గం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమ త్తతతో ఉం డాలన్నారు. బాంబు డిస్పోజల్ టీమ్, స్పెషల్ పార్టీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి కె.ప్రకాష్ బాబు, ఎఎస్‌పి(ఎఆర్) బి.రమణయ్య, ఎఆర్ డిఎస్‌పి కె.శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐ భాస్కర్‌రెడ్డి, ఆర్‌ఐలు ఆనంద్, వీరేష్, శివరాముడు పాల్గొన్నారు.

సిఎం జిల్లా పర్యటన ఖరారు : ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా 11న నిర్వహించనున్న కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరఫున పట్టువ స్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నారు. జిల్లా పర్యటన అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబు 3.35 గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 4.20కి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 4.30కు రోడ్డు మార్గాన బయల్దేరి ఒంటిమిట్ట టిటిడి గెస్ట్ హౌస్ చేరుకుంటారు. 6.05కు గెస్ట్‌హౌస్ నుంచి బయల్దేరి 6.10కి కోదండరామ స్వామి దేవాలయం సందర్శిస్తారు. 6.10 నుంచి 6.15 మధ్య పట్టువస్త్రాలు స్వామి వారికి సమ ర్పిస్తారు. 6.35కు కల్యాణ వేదిక వద్దకు చేరుకుంటారు. 6.45 నుంచి కల్యా ణంలో పాల్గొంటారు. 8.40కు టిటిడి గెస్ట్ హౌస్ చేరుకుని అక్కడే రాత్రికి బస చేస్తారు. 12న ఉదయం 8.50కి టీటీడీ గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి 9.20కి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుని 9.30కు విజయవాడ బయలుదేరి వెళతారు.

11న కల్యోణోత్సవానికి ప్రత్యేక బస్సులు : 11న నిర్వహించే ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కల్యాణోత్సవానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్‌టిసి ఆర్‌ఎం గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ డిపోల నుంచి 135 బస్సులను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పార్కింగ్ స్థలం నుంచి కల్యా ణోత్సవ వేదిక వద్దకు పది ఉచిత బస్సులను టిటిడి సౌజన్యంతో ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిటిడి జెఇఒ వెంకయ్య చౌదరి

గృహ నిర్మాణాల ప్రక్రియ వేగవంతం : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విసి హాల్లో పేదలకు గృహ నిర్మాణ పథకంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పురోగతిపై ఆ శాఖ డిఇలు, ఎఇలు, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ సొంతింటి కల సాకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందిన్నారు. ఈ మేరకు అదనపు ఆర్థిక సహాయం కూడా అందిస్తోందిన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరై ఆర్‌సి దశలో ఉన్న ఇంటి నిర్మాణాలను రెండు వారాల్లోగా పూర్తి చేసేలా కృషి చేయాలని సూచిం చారు. లక్ష్యసాధనలో వెనుకబడిన ప్రాంతాల్లో త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఆగిపోయిన ఎస్‌సి, ఎస్‌టి, బిసిల గృహాలు త్వరగా పూర్తి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. 87 సచివాలయాల పరిధిలో ఆర్‌సి దశలో ప్రగతిలో చాలా గృహాలు ఉన్నాయని, ఇవి పూర్తి చేస్తే జిల్లాలో మంచి ప్రగతి వస్తుందని అన్నారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు . గృహ నిర్మాణ శాఖ గోడౌన్లలో ఉన్న సిమెంటు స్టీలు స్టాకులను ఆన్‌లైన్, ఆఫ్ లైన్ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచిం చారు. అర్హత గల ప్రతి లబ్ధిదారును డిజిటల్ అసిస్టెంట్ లాగిన్‌లో నమోదు చేయాలన్నారు. పొజిషన్ సర్టిఫికేట్ అవసరమైన ప్రతి లబ్ధిదారు వివరాలను ఆన్‌లైన్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఇప్పటివరకు 1876 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, ఇంకను 11776 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. డిమాండ్ సర్వేలో భాగంగా ఇల్లు లేని వారిని వెంటనే గుర్తించి నివేదికలు రూపొందించాలని తెలిపారు. కొత్తగా మంజూరు చేసే ఇంటి నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4.30 లక్షలు మంజూరు చేస్తోందని ప్రతి నిరుపేదకు గృహాలు ఏర్పరిచే లక్ష్యంతో అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన 2025 సంవత్సరం నూతన డైరీలను కలెక్టర్ ఆవిష్కరించారు. సమా వేశంలో గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి శివయ్య, డిఇలు, ఎఇలు, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై సీతారామలక్ష్మణులు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట



ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం రాత్రి విశేషమైన హను మంత వాహన సేవ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామలక్ష్మణులు ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి దర్శించుకున్నారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కల్యాణానికి 70 వేల తిరుమల లడ్డూలు : ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. రాములోరి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి) కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఇఒ (జనరల్) శివప్రసాద్, ఎఇఒ బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు.



మాట్లాడుతున్న చీఫ్ మెకానిక్ ఆనంద్

డ్రైవర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

ప్రజా రవాణా సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లు కొత్త బస్సుల నడపడంలో ఇస్తున్న శిక్షణను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు ఆర్‌టిసి చీఫ్ మెకానిక్ ఆనంద్, పీలేరు డిపో మేనేజర్ నిర్మల తెలిపారు. బుధవారం స్థానిక ఆర్‌టిసి గ్యారేజ్‌లో పీలేరు డిపోకు కొత్తగా వచ్చిన ఎనిమిది ఎఎల్‌బిఎస్-6 మోడల్ ఇంజిన్ల బస్సులు నడపడంలో డ్రైవర్లకు అవసరమైన మెళుకువలతో చిఫ్ మెకానిక్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ మారుతూన్న రహదారుల స్థితిగతులను అనుసరించి బస్సు ఇంజిన్ల సాంకేతికతలో మార్పులు, చేర్పులు కంపెనీలు తెస్తున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లు వీటిపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకుని బస్సులు నడపడం చాలా అవసరమని సూచించారు. ప్రధానంగా గేర్లు మార్చడంలో పాత బస్సుల్లోకన్నా కొత్త వాటిలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారని తెలిపారు. డిపో మేనేజర్ నిర్మల మాట్లాడుతూ ప్రస్తుతం పీలేరు డిపో నుంచి హొస్పేట, బెంగళూరు, శ్రీశైలం, రాయచోటి-తిరుపతి ప్రాంతాలకు నడుపుతున్న పాత బస్సుల స్థానంలో ఈ కొత్త బస్సులను నడపనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీలేరు గ్యారేజ్ ఎం.ఎఫ్ హరినాథరెడ్డి, డ్రైవర్లు రమణ, వెంకటరమణ, సురేష్, సుబ్రహ్మణ్యం, మెకానిక్‌లు పాల్గొన్నారు.

'అన్నమాచార్య'లో ఘనంగా టెక్‌ఫెస్ట్-2025

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య యూనివర్శిటీలో బుధవారం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రెండు రోజుల సాంకేతిక, సాంస్కృతిక మహోత్సవం టెక్‌ఫెస్ట్-2025 ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ఆర్.కె.వ్యాలీ క్యాంపస్, ఆర్‌జియుకెటి ఎపి డైరెక్టర్ డాక్టర్ ఎవిఎస్ఎస్‌కుమారస్వామిగుప్తా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో జరిగే మార్పులను గుర్తించి, విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలన్నారు. వైస్ చాన్సలర్ డాక్టర్ సాయిబాబారెడ్డి మాట్లాడుతూ టెక్‌ఫెస్ట్-2025 వంటి వేదికలు విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే గొప్ప అవకాశాలుగా నిలుస్తాయన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి. నారాయణ మాట్లాడుతూ ఇలాంటి వేదికలు విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయో గపడతాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు జీవి తంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మల్లిఖార్జునరావు, డీన్ ఎం.సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-రాయచోటి

లక్కిరెడ్డిపల్లె ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మండిపల్లె వెంకటశివ తిమ్మారెడ్డి సేవలు ఎనలేనివని వక్తలు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వెంకట శివ తిమ్మారెడ్డికి బుధవారం పట్టణంలోని సుధా కల్యాణ మండపంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్‌ఒ రఘురామ్, జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, గాలివీడు వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, రాయచోటి ఇన్‌ఛార్జి తహశీల్దార్ నరసింహా కుమార్, లక్కిరెడ్డిపల్లె తహశీల్దార్ శ్రీనివాసులు, రామాపురం తహసీల్దార్ రామాంజులు, ఎంఇఒ లు శ్రీనివాసులు, శివానాయక్, ఆంజనేయులు నాయుడు, రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నేతలు పిసి రెడ్డెన్న, అంకం శివారెడ్డి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సం ఘాల నేతలు హాజరయ్యారు. తిమారెడ్డి దంపతులను పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా నిర్వహించారు.



విద్యార్థిని అభినందిస్తున్న డిఇఒ సుబ్రహ్మణ్యం

డ్రాపౌట్స్ విద్యార్థులపై దృష్టి పెట్టాలి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి

బడి బయట ఉన్న ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లిలో జడ్‌పి హైస్కూల్ సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యే విద్యార్థుల పేర్లు డ్రాప్ బాక్స్‌లో ఉంచకూడదని అన్నారు. అలా ఉండే విద్యార్థులను తిరిగి చేర్చుకొని వారితో ఫోటో దిగి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. హాజరు పట్టీలోని విద్యార్థుల వివరాలు, ఆన్‌లైన్‌లోని విద్యార్థుల వివరాలతో సరిపోవాలన్నారు. హెచ్చుతగ్గులు లేకుండా ఒకే విధంగా ఉండాల న్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో ఖాళీలు లేకుండా విద్యార్థులకు సంబంధించిన అన్ని వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ముందస్తుగా పాఠశాల హ్యాబిటేషన్ పరిధిలోని ఒకటవ తరగతిలో చేరబోయే విద్యార్థుల వివరా లను ఆ గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తల ద్వారా సంబంధిత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలుసుకొని నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. పాఠశా లలో చదివే ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అపార్ ఐడి వచ్చే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం చదివే విద్యార్థులందరూ డ్రాప్ అవుట్స్ కాకుండా వంద శాతం పై తరగతులకు వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సమ్మిళిత విద్య జిల్లా కో-ఆర్డినేటర్ జనార్ధన్ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు వితరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : ఇటీవల డిబిఎన్ పల్లె దళితవాడకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు కుల్లూరు నరసింహులు వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. బుధవారం వారి కుటుంబానికి పుల్లంపేట మండల విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి ఆధ్వర్యంలో మల్లోరి పల్లెకు చెందిన నాగిరెడ్డి సుబ్బారెడ్డి సహకారంతో రెండు ప్యాకెట్లు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని, మృతుడు నరసింహులు కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో డిబిఎన్‌పల్లె గ్రామ పెద్ద హరికృష్ణ, గంగారామ్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న సుబ్బ నరసారెడ్డి

పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారతదేశ తొలి సాంఘిక సంస్కర్త, మహిళా విద్యకు ఆద్యుడు, బహుజన పితామహుడు మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రి బాయి పూలే దంపతులకు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి సత్కరించాలని, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో శ్రీచందు విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 11న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి, అధికారికంగా మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి మహాత్మ జ్యోతిరావుపూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని కేంద్రానికి తీర్మానాన్ని పంపిందని గుర్తు చేశారు. ఇక్కడి ప్రభుత్వం కూటమిలో భాగస్వామిగా ఉన్నందున కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పూలే దంపతులకు భారతరత్న వచ్చేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగానైనా బిసి కుల గణన చేసి ఆ కులాల జనాభా నిష్పత్తిని బహిర్గతం చేసి, వారి వారి కులాల జనాభా దామాషా ప్రకారం అన్ని హక్కులు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బహుజనసేన ఆధ్వర్యంలో ఈనెల 11న మదనపల్లెలో మహాసంకల్ప ర్యాలీని ఏర్పాటు చేశామన్నారు. ఈ ర్యాలీలో బిసిలు, విద్యార్థి సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-రాయచోటి: పట్టణంలో దీప బ్లడ్ బ్యాంకులో రుక్సానా బుధవారం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మీ నేస్తం సేవా సంస్థ వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ మాట్లాడుతూ వేసవి కాలంలో రక్త కొరత ఎక్కువ ఉంటుంది ఇలాంటి సమయంలో ముందుకు వచ్చిన రక్తదానం చేసి మరొకరికి ఉపయోగపడుతుందని అన్నారు. రుక్సానా మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త కొరత రాకుండా చేయవచ్చు అన్నారు. భూపతి యాదవ్ వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దీపబ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోన, వెంకటేష్, నరేష్, సులోచనమ్మ పాల్గొన్నారు.

రమణీయం..రథోత్సవం

ప్రజాశక్తి-వాల్మీకిపురం



శ్రీ పట్టాభిరామస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధ వారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడి ఉత్సవర్లను శోభాయ మానంగా అలంకరించి రథాన్ని అధిష్టించి తిరుమాఢవీధుల్లో విహరించి భక్తులను అనుగ్ర హించారు. రథోత్సవం ముందు భక్తులు రామనామ స్మరణ, డప్పు వాయిద్యాలు, భజన బృందాలు, కోలాటాలు, సంకీర్తనల నడుమ కోలాహలంగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు అందించారు. అశేష సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి రథాన్ని తిరుమాడ వీధుల్లో విహరించి యథాస్థానానికి చేరిన తర్వాత స్వామివారిని తిరుచ్చిలోకి వేంచేపు చేసి హారతి ఇచ్చారు. అంతకుముందు వేకువజామున సుప్రభా తసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, మొదటి గంట, శాత్తుమొర కార్యక్ర మాలు భక్తులకు కనువిందు చేశాయి. రథోత్సవం అనంతరం స్వామి వారికి స్నపన తిరుమంజనం, కైంకర్యములు శాస్త్రో క్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై మండిపడ్డ భక్తులు : భక్తుల మనోభావాలు దెబ్బతినేలా పోలీసుల తీరు ఉందని భక్తులు మండిపడ్డారు. రథోత్సవం సందర్భంగా స్థానిక పోలీసులతో పాటు జిల్లా లోని పలువురు సిఐలు, ఎస్‌ఐలు, కానిస్టేబుల్స్ విధుల నిమిత్తం వాల్మీకిపురంకు వచ్చారు. అయితే రథోత్సవం ఊరేగింపు సందర్భంగా రథోత్సవం మధ్యలో షూ వేసుకొని రథోత్స వంలో పోలీసులు పాల్గొనడం, షఉ తీసేసి రావాలని టిటిడి సిబ్బంది, సెక్యూరిటీ చెప్పినా ఓ పోలీస్ అధికారి వినకపోగా మేము తీయము అని చెప్పడంపై అధికా రులు, సిబ్బంది, ప్రజలు సైతం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రథోత్సవం జరిగేంత సేపు వారు షూ వేసుకొని ఉండడంతో భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో పోలీసులపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.



శీతల పానీయపు యంత్రాన్ని ప్రారంభిస్తున్న మస్తాన్‌వలి

చల్లని తాగునీరు ఏర్పాటు

ప్రజాశక్తి-నందలూరు

ప్రజలు, ప్రయాణికుల అవసర నిమిత్తం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్‌లోని బస్సుషెల్టర్‌లో స్వచ్ఛమైన చల్లటి తాగునీటిని ఏర్పాటు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి మస్తాన్‌వలి తెలిపారు. బుధవారం సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాగునీటి కేంద్రాన్ని ఆయన పారంభించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ బస్టాండు కూడలిలో ఏర్పాటుచేసిన తాగునీటి కేంద్రం వలన ప్రజల దాహార్తి తీరుతుందన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేసవికాలంలో ప్రజలకు స్వచ్ఛ మైన తాగునీటిని అందించేందుకు శీతల పానీయపు యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రయా ణికులు, పాదాచారులు తాగునీటిని సద్వినియోగం చేసుకొవలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సునీల్, నాగిరెడ్డిపల్లి కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు గంధంగంగాధర్, నాగేంద్ర, శంకర, మస్తాన్, ఎముక దుర్గయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నిస్సార్ అహ్మద్‌ను సన్మానిస్తున్న బయన్న, నాయకులు

వైసిపి మండల ఉపాధ్యక్షుడిగా బయన్న

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె మండల వైసిపి ఉపాధ్యక్షునిగా చాట్ల బయన్న ఎన్నికయ్యారు. బుధవారం మదనపల్లె నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, తనపై నమ్మకముంచి ఇంత పెద్ద బాధ్యత ను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తనవంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తానన్నారు. టిడిపి మోసపూరిత సూపర్ సిక్స్ పథకాల పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి అమలుకు పోరాటం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. రెడ్ బుక్ రాజ్యాంగం, అక్రమ కేసులు, అరెస్టులకు భయపడేది లేదని, మండల కార్యకర్తలకు మనోధైర్యంగా ఉంటామని పేర్కొ న్నారు. బయన్న వెంట నారాయణరెడ్డి, మురళి, లోకేశ్వర్ రెడ్డి, సురేష్, కళ్యాణ్ ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయం పున:ప్రారంభం

ప్రజాశక్తి-వీరబల్లి



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న హరినాథరెడ్డి దంపతులు

మండలంలోని డి. రాచపల్లి పంచాయతీ పుల్లగూర గండి దగ్గర మాండవ్య నది పైన వెలిసిన ఆంజనేయ స్వామి గుడిని, ఓబులేశ్వర స్వామి కన్‌స్రక్చన్ అధినేత స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ దీన్నేపాటి హరినాథ్ రెడ్డి, సతీమణి దిన్నపాటి లక్ష్మీ ప్రసన్న, నాగూర్ రెడ్డి దంపతులు బుధవారం ఘనంగా ప్రారం భించారు. కుమార్ స్వామి పూజలు చేసి ప్రారంభించారు. మాజీ హైకోర్టు జడ్జి నాగార్జున రెడ్డి దంపతులు, తాటికుంట్ల శ్రీధర్‌రెడ్డి, కాంట్రాక్టర్ నాగూర్ రెడ్డి దంపతులు, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టాలని ఉద్దేశంతో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పుల్లగూర గండి మాండవ్య నదిపై వెలిసిన ఆంజనేయ స్వామి క్షేత్రం ఎన్నో వరదలను చవిచూసినప్పటికి నాలుగేళ్ల క్రితం వచ్చిన వరదలతో ఆలయం దెబ్బతిని ఆలయ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. ఆలయ పునః నిర్మాణం కోసం గ్రామ ప్రజలతో చర్చించి ఆలయ నిర్మాణంతో పాటు ఆలయాన్ని పూర్వ వైభవంగా తెచ్చేందుకు సొంత నిధులతో మరమ్మతులు చేయించి తన వంతు సహ కారంతో ఆలయాన్ని తిరిగి ప్రారంభించామన్నారు.. ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వీరబల్లి, రామాపురం, సుండుపల్లి, మండలాల నుంచిపాల్గొన్నారు. వచ్చిన భక్తులు ఆంజ నేయస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇఇ సహదేవ రెడ్డి, డిఇ వెంకట సుబ్బయ్య, ఎఇ ధర్మారెడ్డి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతి బాధాకరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో హెచ్‌ఎన్‌ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందడం బాధాకరమని మదనపల్లి తహశీల్దార్ ధనుంజయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా పీలేరు నుంచి రాయచోటి కలెక్టర్ కార్యాలయానికి వెళుతుండగా మార్గమధ్యంలో సంబేపల్లి వద్ద డిప్యూటీ కలెక్టర్ కారును ఎదురుగా మరోకారు వేగంగా ఢీకొనడంతో ఈ ఘోరం జరిగిందని అన్నారు. విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేసే అధికారిణిగా రమాదేవి గుర్తింపు పొందారన్నారు. డిప్యూటీ కలెక్టర్ మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఒక మంచి అధికారిని కోల్పోవడం తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కేరళ తరహాలో పంచాయతీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పీలేరు



మాట్లాడుతున్న ఇఒ గురుమోహన్

కేరళ రాష్ట్రం తరహాలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీల ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు పీలేరు గ్రామ పంచాయతీ ఇఒ గురుమోహన్ తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పంచాయతీ పరిధిలోనూ ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కేరళ ప్రభుత్వంలోని ప్రతి పంచాయతీలోనూ స్థానికంగా అక్కడ జరుగుతున్న పనులను, మంజూరు చేయాల్సిన పనులను నోటీసు బోర్డులో ప్రతిరోజు ఉంచుతున్నారని అన్నారు. మన రాష్ట్రంలో కూడా నిర్వహించేందుకు తగిన సన్నాహాలు మొదలు పెట్టమని రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలియజేశారు.

ఆరోగ్య పరీక్షలతో సురక్షిత మాతృత్వం సాధ్యం

ప్రజాశక్తి-పీలేరు

గర్భిణులకు ఆరోగ్య పరీక్షల ద్వారా సురక్షిత మాతృత్వం సాధ్యమౌతుందని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. బుధవారం తలుపుల పిహెచ్‌సిలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలతో తల్లీబిడ్డ ప్రతికూల ఆరోగ్య సమస్యల అంచనా సాధ్యమని అన్నారు. గర్భిణీ కాలంలో కనీసం నాలుగు సార్లు వైద్యుల చేత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా పిండంలోని శారీరక లోపాలు, పిండం ఎదుగుగదల, తల్లిలో రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, గుర్రపు వాతం మొదలగు గర్భిణి క్లిష్ట సమస్యలను ముందుగా తెలుసుకుని తగిన నివారణ చర్యలు తీసుకోవడంతో సురక్షిత మాతృత్వం సాధ్యమవుతుందని అన్నారు. ఆరోగ్య పరీక్షల అవసరంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ఆరోగ్య పరీక్షలకు సహకరించాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణులకు స్థానిక పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న హంసవేణి సహాయ, సహకారంతో 26 మంది గర్భవతులకు పండ్లు, పాలు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, కృష్ణయ్య, ఎఎన్ఎం నాగవేణి, ప్రమీల, సిహెచ్ఒ కుముద, ల్యాబ్ టెక్నిషియన్ కుమార్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న వైద్య సిబ్బంది

ప్రభుత్వ భూమి కబ్జా



తొమ్మిదవ నెంబర్ ప్లాట్ ఆక్రమించుకున్న స్థలం

ప్రజాశక్తి-నందలూరు

రాజంపేట మండలం తొగురుపేట గ్రామపంచాయతీ పరిధిలోని సాలిపేట గ్రామంలో భీము భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు, దాదాపు ఏడు సెంట్లకు పైగా ఇంటి స్థలాన్ని ఆక్రమించి దర్జాగా ఇంటిని నిర్మించుకున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. 2021లో అన్నమయ్య డ్యాం కొట్టుకొని పోయి వచ్చిన వరదల కారణంగా తొగురుపేట గ్రామ పంచాయతీ మొత్తం ముంపునకు గురైందని అన్నారు. వరదల కారణంగా పలు ఇల్లు చాలా మటుకు నేలమట్టమయ్యాయని, ఆ సమయంలో వరద బాధితులకు ప్రభుత్వం ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని ఉచితంగా పంపిణీ చేసిందని తెలిపారు. అందులో భాస్కర్ రెడ్డికి ప్రభుత్వం 8 వ నెంబర్ ప్లాట్‌ను కేటాయించడం జరిగిందని, కానీ ఆయన 9వ నెంబర్ ప్లాట్ తోపాటు మరికొంత జాగాను ఆక్రమించి అందులో ఇంటిని నిర్మించు కున్నాడని తెలిపారు. 50 సంవత్సరాల క్రితం సాకలోళ్ళ మాన్యం కింద సుమారు రెండున్నర ఎకరా మూడు కుటుంబాలకు ఇచ్చారని తెలిపారు. ఆ భూమిని బలవంతంగా తీసుకోవడంతోపాటు బండి రేవుకు వెళ్లే దారిలోని మరికొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడని చెబుతున్నారు. సుమారు 14 పల్లెల గ్రామాల పశువులు, ప్రజలు ఈ దారి గుండా రాకపోకలు సాగించేవారని అన్నారు. ప్రస్తుతం భాస్కర్ రెడ్డి బండి రేవుకు వెళ్లే దారిని మూసివేసి కబ్జా చేశాడని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం లేదు



భీము భాస్కర్‌రెడ్డి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశాను. అయినా అతనిపై చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి. ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి.

- గాడి శివారెడ్డి, తొగురుపేట

కరోనా సమయంలో నిలిచిన రైళ్లను పునరుద్ధరించండి

ప్రజాశక్తి-పుల్లంపేట

రైల్వే బోర్డు డిఆర్‌యుసిసి సమావేశం గుంతకల్లు డివిజన్ పరిధిలోని రైల్వే జిఎం.చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోర్టు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, సెట్టిగుంట, ఓబులవారిపల్లి, రెడ్డిపల్లి హోల్డింగ్ సమస్యలను సమావేశంలో లేవలెత్తడం జరిగిందని తెలిపారు. ఇటీవల రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి పార్లమెంటులో పలు రైళ్ల నిలిపివేత విషయమై మాట్లాడారని అన్నారు. కరోనా సమయంలో నిలిపిన పలు రైళ్లను వెంటనే పునః ప్రారంభించాలని అధికారులకు తెలియజేశారని పేర్కొన్నారు. రాజంపేటలో చెన్నై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, హరిప్రియ, సంపర్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వే కోడూరులో హరిప్రియ, చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, నంద లూరు స్టేషన్‌లో రాయలసీమ ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చర్యలు తీసుకోవాలని కోరారు. బ్రిటిష్ కాలం నుంచి ఎంతో ప్రసిద్ధి చెందిన రెడ్డిపల్లె స్టేషన్‌లో ఇంటర్సిటీ, అరక్కోణం రైళ్లను వెంటనే పునః ప్రారంభిం చాలని ఎంపీ ఇటీవల కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్‌కి వినత పత్రం సమర్పించడం జరిగిందని తెలియజేశారు. ఓబులవారిపల్లి స్టేషన్‌లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పుల్లంపేటలో నంద్యాల డెమో ప్యాసింజర్ పలు రైళ్ల నిలిపివేత విషయమై సమావేశంలో చర్చించారని అన్నారు. నందలూరు స్టేషన్‌లో పలు రైళ్లకు నీరు నింపుకొని సౌకర్యం కల్పించాలని దేశంలోనే రెండో అయోధ్యగా పేరుపొందిన శ్రీరాముడు కొలువైన ఒంటిమిట్టలో అన్ని రైళ్ళకు నిలువదల సౌకర్యం కల్పించాలని సమావేశంలో పేర్కొన్నారు.



మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు : 'ముక్కా'



గ్రామ సచివాయలాన్ని ప్రారంభిస్తున నెమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డి

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చేందుకే సచివాలయాలను ప్రారంభిస్తున్నామని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మండలంలోని రాఘవ రాజాపురంలో గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రం ఆరోగ్య కేంద్రాన్ని రూపానందరెడ్డి, ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్, సర్పంచ్ ఆర్. నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామస్తులు చిన్న చిన్న పనులకై మండల కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇది గ్రామ అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువత అందరికీ ఉపయోగపడే విధంగా ఈ మూడు కేంద్రాలు ఒకే చోట ఏర్పాటు చేశామని అన్నారు. రైతులకు సాగు సమాచారం, ప్రజలకు వైద్య సదుపాయాలు, పౌర సేవలు ఒకేచోట అందించడం గొప్ప విషయమని భావిస్తున్నామని ఇది రాఘవ రాజుపురం అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ బాల నరసింహులు, ఎంపిడిఒ నాగార్జునరావు, డి.కృష్ణంరాజు, ఆర్‌వి. రమణ, సుబ్బారెడ్డి, రవికుమార్‌రాజు, గడిగోట సుబ్బరాయుడు, సర్పంచ్ సంయుక్త, ప్రకాష్ వర్మ పాల్గొన్నారు.



విద్యార్థులు అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన 'మిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె

అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్-ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగానికి చెందిన రెండవ సంవత్సర విద్యార్థులు అర్. భావన, కె.గౌతమీ ప్రియా తిరుపతి సమీపంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన ఆవిష్కార్ - 2025 పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. మహిళల భద్రత కోసం ఎఐ ఆధారిత కెమెరాలు అనే కీలక అంశంపై పరిశోధన పత్ర ప్రదర్శనలో ప్రతిభ కనపరిచి మొదటి బహుమతిగా రూ.2వేలు నగదు పొందినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మహిళల భద్రతపై ప్రభు త్వాలు, సమాజం తీవ్రంగా ఆలోచిస్తున్న సమయంలో ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత పరిష్కారాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ పద్మ, శాయిాజ్ అహమ్మద్ తెలిపారు.

15న రైతుల హక్కుల పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

దేశవాళి రకాలు, రైతుల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 15న నిర్వహించినట్లు కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి పర్యవేక్షణలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రింద నిర్వహించబడుతున్న కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో దేశవాళీ రకాలు, రైతు హక్కుల పరిరక్షణ చట్టం, 2001 గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, సత్యసాయి మొదలగు జిల్లాల్లోని దేశవాళీ రకాలను కాపాడుకుంటున్న రైతులు, రైతు సంఘాలు, ఇతర సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఆమె తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ముగిసిన చౌడేశ్వరి జ్యోతి ఉత్సవాలు

ప్రజాశక్తి-చిన్నమండెం :

మండల పరిధిలోని దేవగుడిపల్లి గ్రామం కొండమూలలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు జరిగిన చౌడేశ్వరి మాత జ్యోతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరి జ్యోతి ఉత్సవాలలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-పీలేరు : పీలేరులో ఎన్‌ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ నివాసం వద్ద జెండా ఎగరేసి, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ 1971 సంవత్సరం ఏప్రిల్ 9న ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగాన్ని ఇందిరా గాంధీ ప్రారంభించారని అన్నారు. విద్యార్థుల సమస్యలపై, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై, విద్యార్థులు యువత స్పందించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సి.సాయిసంపత్‌కుమార్, పీలేరు నియోజకవర్గ నాయకులు లోకేష్, రెడ్డి, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, సాంబపాల్గొన్నారు.

ఆంధ్రా పెన్షనర్ల పార్టీ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రా పెన్షనర్ల పార్టీ మదనపల్లె కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక బెంగళూరు రోడ్డు గిరిరావు దివ్యజ్ఞాన ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. బుధవారం జరిగిన ఎన్నికలకు, ఎన్నికల అధికారిగా మాజీ మండల విద్యాశాఖాధికారి, ప్రముఖ రచయిత పోతబోలు రెడ్డెప్ప వ్యవహరించారు. నూతన అధ్యక్షుడుగా మణికంఠ నారాయణ, సహాధ్యక్షుడిగా ఎం.శివప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జానశాల గురునారాయణాచారి, సహ కార్యదర్శిగా ఎస్.కృష్ణమూర్తి, కోశాధికారిగా రెడ్డెప్పలను ఎన్నుకున్నారు.



నీటి కుంటలు పరిశీలిస్తున్న పీడీ వెంకటరత్నం

నీటి కుంటలు రైతులకు ఉపయోగకరం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

నీటి కుంటలు రైతులకు ఎంతో ఉపయోగకరమైన జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులు వెంకట రత్నం పేర్కొన్నారు. బుధవారం కోడూరు మండలం గుండాలపల్లి గ్రామపంచాయతీ రైతు పొలంలో నీటి కుంట పనిని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి కుంట కట్టపైన చుట్టూ చెట్లు నాటారు. అనంతరం ఓబనపల్లి గ్రామ పంచాయతీకు చెందిన కనుపర్తి రత్నమ్మ అనే లబ్ధిదారు పౌల్ట్రీ షెడ్ తనిఖీ చేశారు. లబ్ధిదారుడు కోళ్ల పెంపకం కూడా చేయడంతో బాగా చేశారని ప్రశంసించారు. రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీలో పశువులకు నీటి తొట్ట నిర్మాణం పనిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎపిఒ మృత్యుంజయరావు, ఇసి శివశంకర్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోట : నీటి తొట్టెల నిర్మాణం, ఉపయోగంపై సమీక్ష ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ఉపాధి హామీ ఎపిడి నందకుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో 38 పనులు మంజురయ్యాయని, మూడు రోజుల్లో పూర్తి చేయాలనీ సూచించారు. కూలీల సంఖ్య మండలానికి 1304మంది రోజుకు పనులు కల్పించాలని టార్గెట్ ఇచ్చారు. ప్రతి జిపికి జూన్ నెల ఆఖరుకి 25 ఫారంపాండ్స్ పూర్తి చేయాలనీ సూచించారు. హార్టికల్చర్‌లో ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులను ఎంపిక చేసి ఎస్టిమేషన్ వేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఎఫ్ఎలు, ఎపిడి, టిఎ బాబాజీ, టిఎలు, ఎపిఒ వెంకటేష్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-రామాపురం

ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ పద్ధతిలో తక్కువ పెట్టుబడితో పంటసాగు చేస్తే ఎక్కువ దిగుబడి సాధించవచ్చునని మోడల్ మేకర్ సదాశివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన సూరం రాఘవరెడ్డి అనే రైతు ఒక ఎకరం పొలంలో జీవామృతం చేసి బీజామృతంలో విత్తన శుద్ధి చేసిన 30 రకాల విత్తనాలను చెల్లించడం వల్ల 30 రోజులకే ఆకుకూరలు కోతకు వచ్చాయి. 40 రోజుల నుంచి 50 రోజులకు పూత దశకు వస్తుందని, దానిని పశువులకు మేతగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేపును పశువులు తినడం వల్ల పశువుల కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయని, పాలు ఎక్కువగా ఇస్తాయి పాలల్లో వెన్న శాతం పెరుగుతుందని చెప్పారు. పశువుల మేపు అయిపోయిన తర్వాత భూమిని కలయదున్నడంవల్ల భూమి కావలసిన అన్ని రకాల పోషకాలు అవుతున్నారు భూమిలో కర్బనం భూసారం పెరుగుతుందన్నారు. తద్వారా పంటలకు మొక్కలకు రోగనిరోధక శక్తి పెరిగి పంట దిగుబడులు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ కవిత ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు సూరం వెంకట రామిరెడ్డి, సుధాకర్, శ్రీదేవి, రమణ, ప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్



చెల్లా చెదురుగా పడి ఉన్న వస్తువులను పరిశీలిస్తున్న పోలీసులు

పుల్లంపేటలో భారీ చోరీ

-160 గ్రాముల బంగారం, రూ.8 లక్షలు నగదు మాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రమైన పుల్లంపేట నట్ట నడిబొడ్డున భారీ చోరీ జరిగింది. 160 గ్రాములు బంగారు, 70 గ్రాములు వెండి, ఎనిమిది లక్షల రూపాయలు నగదు దొంగలు దోచుకెళ్ళారు. బాధితుని కథనం మేరకు.. పుల్లంపేట నాగులుపురి గట్టున షేక్ మస్తాన్ ట్రావెల్ ఏజెంట్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఇంటికి తాళం వేసి తన కుమార్తెను చూడడానికి రాయిచోటికి కుటుంబంతో సహ వెళ్ళాడు. ఇది గమనించిన దొంగలు మంగళవారం రాత్రి ఇంటి బయట వేసిన తాళాలను తొలగించి ఇంటిలోకి వెళ్లి కబోర్డ్ లో ఉన్న నల్లపూసల దండ 65 గ్రాములు, పెద్ద చైను 22 గ్రాములు, చిన్న చైను 11 గ్రాములు ,బ్రాస్లెట్ 12 గ్రాములు,నాలుగు పెద్ద ఉంగరాలు,రెండు చిన్న ఉంగరాలు ,పాపిటిబిల్ల, కమ్మలు ,వెండి 70 గ్రాములు వెలసి మొత్తం 160 గ్రాములు బంగారు, 70 గ్రాములు వెండి,8 రూ. 8లక్షలు దొంగలు అపహరించినట్టు బాధితుడు మస్తాన్ తెలిపాడు. సమాచారం అందుకున్న రాజంపేట సిఐ బి.వి.రమణ పుల్లంపేట ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌ని, క్లూస్ టీమ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ప్రజాశక్తి-రామాపురం



వరుణ్‌కుమార్‌రెడ్డి(ఫైల్ ఫొటో)

మండల పరిధిలోని ఐరిస్ హోటల్ సమీపంలో బుధవారం కారు, బైక్ ఢీకొన్న ఘటనలో వరుణ్‌కుమార్‌రెడ్డి(21) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసు వివరాలు మేరకు.. మండలంలోని బండపల్లి పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లె చెందిన వరుణ్‌కుమార్‌రెడ్డి బైక్‌పై రాయచోటి నుంచి ఇంటికి వస్తుండగా కడప వైపు నుంచి అరుణాచలం వెళుతున్న కారు బైక్‌ను ఢీకొనడంతో వరుణ్ కుమార్ అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించారని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేవాన్ని రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చేతికి అంది వచ్చిన కొడుకు మృత్యువాత పడడంతో తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నవమాసాలు మోసి, కని పెంచిన పిల్లలు చెప్పి మాట వినకుండా తరచూ గొడవ పడుతుండడంతో మనస్తాపానికి గురైన తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం గుర్రంకొండ మండలంలో చోటు చేసుకుంది. బాధితురాలి కుటుంబసభ్యుల కథనం మేరకు.. గుర్రంకొండకు చెందిన లక్ష్మీదేవి, తన ఇంట్లో పిల్లలు చిన్న చిన్న విషయాలకే గొడవ పడుతుండడంతో వారించింది. వారు తల్లి మాటను కూడా లెక్కచేయకుండా మరింతగా ఘర్షణ పడడంతో తీవ్ర మనస్తాపం చెంది అధిక మోతాదులో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని వెంటనే మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.